
# చీకటమ్మ! - చీకటి!

## డా॥ వి. చంద్రశేఖరరావు



ముండి చేతులు రెండిట్నీ ఒక దానిపై ఒకటి 'టప్' మంటూ కొట్టి, పగిలిన భిక్షాపాత్రలాంటి చేతిని ముందుకు సాచాడు హాస్పటల్ గేటు ముందున్న లెప్రర్.

యాభైపైసల బిళ్ళ అతని చేతిలో వేస్తూ అతని వైపు దీక్షగా చూసింది పార్వతి. వయసును తెలిపే ఆధారాలేమీ లేవు ఆ ముఖంలో. వెలగని రెండు మట్టి ప్రమిదల్లాంటి కళ్ళు. వాటిక్రింద లోపలికి క్రుంగిన ముక్కు, పెదాలు బండబారి, ముఖంపై కణుతులు మొలుచుకు వచ్చి అతి పురాతనమైన 'టెర్రకోట' బొమ్మలా ఉన్నాడు. వాడి కల్లంత దూరంలో చెక్క తొట్టి, అందులో మరో ఆడ లెప్రర్. తొట్టి చుట్టూ పారాడుతున్న రెండేళ్ళ పసివాడు. వాళ్ళ చుట్టూ మూగే లక్షలాది నేత్రాల జుగుప్సను, అసహ్యాలను పట్టించుకోని వాళ్ళ స్పర్శారాహిత్యం ఆశ్చర్యాన్ని కలిగించింది పార్వతికి.

గేటు దాటి లోపలికి వెళ్ళింది. గైనకాలజీ ఒ.పి. బెంచీలపై మాంసపు ముద్దల్లాంటి శరీరాల్ని 'కూలవేసి, వైరాగ్యంగా నిర్లిప్తంగా లేడీ పేషంట్లు.

మల్లెపూవులు, మధురమైన రాత్రులు, వెన్నెలవనాలు, వాటిల్లో విహరించే ఉన్మత్త పారవశ్యాలు.... ఈ ఆడవాళ్ళేనా అనిపిస్తుంది.

"జరగండి! జరగండి డాక్టరమ్మ వస్తుంది! కడుపుతున్న వాళ్ళంతా ఆ వైపు బల్ల వద్దకు రండి!' ముసలి ఆవులాంటి నర్సు వికృతంగా అరుస్తుంది.

......"రెండు నెలలుగా నేప్‌కిన్స్ కొనడం లేదే?" రెహమాన్ అడిగాడు క్యూరియాసిటీతో. "పీరియడ్స్ రావటం లేదు....." అతని ముఖంలోకి చూస్తూ చెప్పింది. కొంచెంసిగ్గు, చిరునవ్వూ మిళితమైన స్వరంతో. నిశ్శబ్దాన్ని చీలుస్తూ 'ముబారక్ హో.......!' అన్నాడు తన సహజమైన అల్లరిని ఆ అరుపులో మేళవిస్తూ.............

"పెళ్ళయిందా మీకు?"

కుర్రడాక్టరమ్మ అనుమానాన్ని ఆపుకోలేక అడిగింది. మెడలో తాళి, కాళ్ళకు మెట్టెలు కనబడక.

"అయ్యింది! అవివేసుకోలేదు. నమ్మకంలేక........."

"మొదటి కాన్పుకదా! ఎందుకు తీయించుకోవాలనుకుంటున్నారు?"

పార్వతి మాటాడలేదు.

"అదీగాక మూడునెలలు దాటింది .......... కొంచెం కష్టంకావచ్చు........ మరోసారి ఆలోచించుకోండి!"

పార్వతి మాట్లడలేదు. కళ్ళలో నీళ్ళు తిరిగాయి. వాటిని ఆపుకొనే ప్రయత్నం చెయ్యలేదు. అవి అలాగే చెంపలపై పారాడాయి కాసేపు.

"రేపు పొద్దున్నే వార్డుకిరా....... కడుపులోకి ఏమీ తీసుకోకుండా..........రా!" మందుల చీటీ రాసిచ్చింది.

బయట వరండా లేడీ పేషంట్లతో క్రిక్కిరిసిఉంది. నిర్లిప్తంగా, వేలాడతీసిన యంత్రాల్లా....... ఇరవై, ముప్ఫయి, నలభై, వయసుల వారీగా నిబద్ధ యంత్రాలు. వీళ్ళలోని బాల్యపు నవ్వుల పరిమళాలు, యవ్వన మధుస్వప్నాలు ఏమై పోయాయి? అన్నీ దోచుకుపోగా, ఒట్టి గోడలు, కప్పులతో మిగిలిపోయిన ఇళ్ళలా ఎందుకింత ఖాళీగా, శూన్యంగా ఉన్నారు?

వరండాలోంచి చూస్తే దూరంగా హంసల గుంపు బిరబిరా నడుచుకుంటూ పోతున్నట్లుగా..... తెల్లగౌనుల నర్సులు డ్యూటీలకు తరలి వస్తున్నారు. గుంపులోంచి చీలి పదిమంది నర్సులు, వరండాలోకి అడుగు పెట్టారు. "ఎందుకట్లా త్రోసుకుంటారు..... సరిగ్గా ఉండలేరా? వెదవసంత! పోయి అటు బల్లలపై కూర్చోండి!" వాళ్ళలోంచి ఒకనర్సు పెద్దగా అరిచింది. ఇవి మాములు హంసలు కాదు, రాక్షస హంసలు అనుకొంది పార్వతి.

"నువ్వు పరమేశ్వరరావుగారి అమ్మాయివి కదూ.....!" అల్లంత దూరంలో బల్లపై కూర్చుని గాజు కళ్ళతో తినేసేలా చూస్తున్న ముళ్ళపందిలాంటి ఆడమనిషి రొప్పుకుంటూ పార్వతివైపు వచ్చింది.

"ముస్లిం కుర్రవాణ్ణెవడ్నో పెళ్ళి చేసుకున్నట్టున్నావు? నువ్వు చచ్చిపోయ్యావని శ్రాద్ధం పెట్టి నానా కంగాళీ చేసాడు మీనాన్న....." పార్వతికి అనీజీగా ఉంది. ముట్టెతో మురికి కుప్పను కెలుకుతున్న పందిని చూస్తే కలిగే అసౌకర్యపు భావన లాంటిది.





"వాడైనా సరిగ్గా చూసుకుంటున్నాడా? లేకపోతే వాడూ వదిలేశాడా?......" సమధానం చెప్పకుండా బయటకు వచ్చేసింది పార్వతి. "ఓసి.... దీని టెక్కు..... ఎవడితోనంటే వాడితో......" మిగిలిన మాటలు పార్వతికి వినబడలేదు. వరండాలో ప్రవహిస్తున్న శబ్ద కాలుష్యంలో కలిసిపోయాయి.

హాస్పటల్ బయట మొండిచేతుల లెప్పర్ కుటుంబం మళ్ళీ ప్రత్యక్షమయింది. ట్రాఫిక్ పోలీసు ఒకడు కర్ర వూపుకుంటూ బూతులు తిడుతూ వస్తున్నాడు. బహుశ వాళ్ళను తరిమి కొట్టడానికి కాబోలు. హాస్పటల్ గోడపై నినాదమేదో రాస్తున్న పద్నాలుగేళ్ల కుర్రవాడు పోలీసును చూసి పారిపోతాడు. "హిందూ దేశం మనది...... హైందవులం మనం......." పూర్తి కాని నినాదం. కుదురుగాలేని అక్షరాలు. గొగ్గిరిగొగ్గిరిగా ఉన్నాయి. హడావుడిగా రాసిన అక్షరాలపై కాషాయపురంగు అటూ యిటూ పడి వికృతమైన మరకల్లా ఉన్నాయి.

..............."నాకెందుకో భయంగా ఉంది పార్వతీ!" రెహమాన్ ముఖం

బయట వరండా లేడీ పేషెంట్లతో క్రిక్కిరిసి ఉంది. నిర్లిప్తంగా వేలాడదీసిన యంత్రాల్లా..... ఇరవై, ముప్ఫయి, నలభై వయసుల వారీగా నిలబడ్డ యంత్రాలు. వీళ్ళలోని బాల్యపు నవ్వుల పరిమళాలు, యవ్వన మధుస్వప్నాలు ఏమైపోయాయి? అన్నీ దోచుకుపోగా ఒట్టి గోడలు, కప్పులతో మిగిలిపోయిన ఇళ్ళలా ఎందుకింత ఖాళీగా శూన్యంగా ఉన్నారు?



పాలిపోయి ఉంది. "ఎక్కడికైనా పారిపోవాలని ఉంది. ఈ మనుషులు, మతాలు, కొట్లాటలు లేని ఇంకేదైనా ప్రపంచంలోకి....." స్వగతంలా గొణుక్కుంటున్నాడు రెహమాన్.........

ఆ రాత్రి ఊరంతా కర్ఫ్యూ. అంతటా నిర్మానుష్యం. ఊరి చివర ఎక్కడో తగలబెట్టబడ్డ బస్సు నుంచి వచ్చే పొగలు ఊరిపై నల్లని ముసుగేదో కప్పినట్లుగా ఆవరించాయి. ఆ మధ్యాహ్నం జరిగిన కొట్లాటలో నలుగురు చనిపోయారు. ఇద్దర్ని సజీవదహనం చేశారు. కాలిన శరీరాల్లోంచి వచ్చే కమురువాసన వీధులనిండా అలముకొని ఉంది. రోడ్డుపై అప్పుడప్పుడు పోలీసు ట్రక్కుల శబ్దాలు మినహా మరే చప్పుడులేదు.

ఒడిలో రెహమాన్ తల నిమురుతూ, ఓదార్పుని, ధైర్యాన్ని తన స్పర్శ ద్వారా అందిస్తున్న సమయంలో..... రెహమాన్ లోపల ఏ పెనుభయమో కదలాడి ఒక్కసారిగా పొగిలిపొగిలి ఏడ్చాడు. అతని జుట్టు నిమురుతూ......."జీవితంలో కెల్లా గొప్ప విషాదం మరణంకాదు. మన లోపల వెచ్చగా పొరాడే ఆలోచన, హేతువు, తెగింపు చనిపోవటమే నిజమైన విషాదం! ఇంత బేలవైతే ఎలాగు!....."

"ఈ అందమైన మాటలు పుస్తకాల్లో వ్రాసుకోడానికి, మీటింగుల్లో ఉపన్యసించడానికి...... బాగుంటాయి. కత్తులతో, బాంబులతో వెంటాడే ఈ వాస్తవం మాటేమిటి?" రెహమాన్ కోపం, దుఃఖం మిళితమైన స్వరంతో అరిచాడు...........

హాస్పటల్ బయట చనిపోయిన మనిషి కోసం, హృదయ విదారకంగా ఏడుస్తున్నారు ఇద్దరు ఆడవాళ్ళు. ఒ.పి. గేటు దగ్గర కేకలు, అరుపులు, మేం ముందంటే మేమని తోసుకోవడాలు- మరణమనే మహాగ్ని నాలుకలు సాచి పక్కనే పోరాడుతున్నా వీళ్ళల్లో 'మేము' అనే స్వార్థంచావదు. గేటు దగ్గర వాచ్ మెన్ తన అర్ధరూపాయి మామూలు కోసం చేతులు సాచే ఉన్నాడు.

పచ్చి బాలింత ఒకతె చేతుల్లో రోజుల శిశువుతో, తల్లో, అత్తో వెంటరాగా గేటు బయటకు వచ్చింది. టెంకాయ దిష్టి తుడిచి ఆమె ముందు 'టప్' మని పగలగొట్టిందా పునిస్త్రీ. అప్పుడే విచ్చుకొన్న లేత గులాబీలా, ఎర్రగా మృదువుగా ఉందా పాప. కళ్ళుతెరిచి ప్రపంచాన్ని వింతగా చూస్తుంది. శిశువుకళ్లలోని స్వప్నలిపిని చదవగలిగితే బాగుణ్ణు! మానవుల కోసం దేవుడు పంపిన ఏ సందేశాన్ని వెంటతెచ్చాడో?

పార్వతికి లోపల పేగు కదిలినట్లనిపించి, హఠాత్తుగా దుఃఖం వేసింది. "నన్ను క్షమించు పాపాయీ!" పొట్ట నిమురుకుంటూ దిగులుగా అనుకొంది..........."మనకు పిల్లలు వద్దు!" తన నిర్ణయాన్ని చెప్పాడు రెహమాన్ జీవంలేని కళ్ళతో.

"ఎందుకని"..........అసహనంగా అడిగింది పార్వతి.

"హిందువుగానో, ముస్లింగానో తప్ప మనిషిగా జీవించలేని పరిస్థితులున్న దేశంలోకి నా బిడ్డను ఆహ్వానించలేను."

దుఃఖంతో పూడుకు పోయి ఉంది రెహమాన్ కంఠం.

"ఏమిటో పిచ్చి!" సానుభూతిగా అంది పార్వతి.

"ఈ విషాదాల్ని మనతోనే ఆగిపోనివ్వు! మరోతరానికి ఎందుకు కొనసాగనివ్వటం! రేపే హాస్పటల్ కి వెళ్ళి........అబార్షన్........." పార్వతి గుండెల్లో తలపెట్టుకొని చాలాసేపు ఏడ్చాడు రెహమాన్..............

హాస్పటల్ గేటుదాటి రోడ్డుపై కొచ్చింది పార్వతి. సిటీ బస్సు ఒకటి నిండు గర్భిణిలా పొరాడుతూ వచ్చింది. ఆగగానే జనం గుంపులు గుంపులుగా మూగారు. బస్సు ఎక్కడానికి ప్రయత్నించింది పార్వతి. మానవశరీరాల వత్తిడి, కంపు. ఎవరికి వాళ్ళు ముందు ఎక్కాలని. ఆ తోపుడులో పార్వతి వెనకబడి పోయింది. బస్సువెళ్ళిపోయింది చక్రాల్ని బరువుగా దొర్లించుకుంటూ. రోడ్డు అంతా ఖాళీగా ఉంది.

మొండి చేతుల లెప్పర్ మళ్ళీ ప్రత్యక్షమయ్యాడు. తోపుడు బండి. అందులోని వాడి లెప్పర్ ప్రేయసి, తోపుడు బండి చుట్టూ పొరాడే పిల్లలు- మొండి చేతుల్ని రెండూ 'టప్' మని కొట్టి, భిక్షపాత్రలాగా ఒక చేతిని ముందుకు సాచాడు. ఇంకో అర్ధరూపాయి వాడి చేతుల్లో పెడుతూ, వాడి మొండి చేతులవైపు చూసింది. స్పర్శ జ్ఞానం లేని చేతులు. ఏ అనుభూతీ అంటని చేతులు.

పార్వతికి తనలోను లెప్రసీ లక్షణాలున్నట్లనిపించింది తనకేకాదు. తనచుట్టూ రోడ్డుపై కులాసాగా నడుచుకుంటూ వెళ్ళే జనంలోనూ. ఈ దేశపు పౌరులందరిలోనూ ఈ లక్షణాలున్నట్లనిపించింది. సర్శ్వారాహిత్యము ఎన్ని విషాదాలు జరిగినా, ఎన్ని మరణహోమాలు జరిగిన ఏమీ పట్టనట్లే

దశాబ్దాలు గడిచే కొద్దీ రాజకీయ, వైజ్ఞానిక, సామాజిక రంగాలన్నింటి పరివర్తనలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ మార్పులన్నీ మనిషి జీవనగతిపై ఆలోచనారీతిపై ప్రభావం చూపిస్తూనే ఉంటాయి.

సమాజంలో, మానవ జీవితంలో వచ్చిన మార్పులే రచయితల భావసరళిని, ఆలోచనా శక్తిని ప్రభావితం చేస్తాయి. తత్ఫలితంగా రచయిత ఎన్నుకొనే ఇతివృత్తం మారుతుంది. సమస్యల స్వరూపం మారుతుంది. రచనా సంవిధానం మారుతుంది. ఏది మారినా మౌలికమైన సాహిత్యపు విలువలు, జీవితపు విలువలు మారవు. మారని ఈ విలువలున్న కథైనా, నవలైనా మరే ఇతర రచనైనా అది ఈతరం రచయిత రచించినదైనా గానీ సాహిత్యాభిమానుల ఆదరణను చూరగొంటుంది. కాలాతీతమైన విలువల్ని ఆవిష్కరిస్తుంది. అందులో సందేహం లేదు. ఈ విలువల్ని ఎత్తిచూపే ప్రయత్నంలో భాగంగా ఈనాటి కథకుల విలువైన రచనల్ని ఆహ్వానం మీకు అందిస్తోంది.

'ఆహ్వానం' ప్రచురించే విలువైన క్రొత్తకథల విశ్లేషణలో పాఠకుల్ని, రచయితల్ని పాల్గొనవలసిందిగా కోరుతున్నాం. తమ అభిప్రాయం సంక్షిప్తంగా, సమీక్షాత్మకంగా రాసి పంపితే ఎన్నిక చేసిన వాటిని ప్రచురించటమే గాక 50రూ. పారితోషికం కూడ పంపుతాం. --ఎడిటర్

## స్ఫూర్తి

అంతర్జాతీయ ఖ్యాతి నార్జించుకొన్న తెలుగు కథ ఈనాడు వ్యాపార విలువలకు బలైపోతున్నదని, మంచి కథలకు కొరత ఏర్పడుతున్నదని కథకులు, కథా వేదికల వారూ గొడవ పెట్టేస్తున్నారు. నిజమే కావచ్చు కానీ, కథకులు ఆర్థిక ప్రలోభాలకు, అర్థంలేని ప్రచారకాంక్షకు అమ్ముడుపోకుండా తమ నిజాయితీని నిలుపుకుంటూ సమాజం పట్ల ఆర్తితో, అవగాహనతో రాసే కథకుల కథలకు 'ఆహ్వానం' పలికే పత్రికలు లేకపోలేదనే విషయం ముందు గుర్తించి, ఇటువంటి పత్రికలకు తమ సహకారం అందించటం ద్వారా తమ వంతు బాధ్యతను నిర్వర్తించమని కోరుతున్నాం.

--ఎడిటర్

జీవించగలిగే నిర్లిప్తత.

హఠాత్తుగా పార్వతి ముందో చెయ్యి ప్రత్యక్షమయింది. "ఆంటీ! జాయిన్ యువర్ హేండ్స్!" ఆరేడేళ్ళపాప. కాన్వెంటు యూనిఫారంలో ముచ్చటగా అందంగా డెకరేట్ చేసిన పుష్పగుచ్ఛంలా ఉంది.


"సెక్యులరిజానికి మద్దత్తుగా, మానవ హారాన్ని నిర్మిస్తున్నాము. రండి! చెయ్యికలపండి!" అంది పెద్ద ఆరిందాలా.

అప్రయత్నంగానే తన చెయ్యిని అందించింది పార్వతి. పార్వతి చేతిని మరో చెయ్యి. ఆ చేతిసి మరో చెయ్యి- అనంతంగా సాగిపోతుందా మానవహారం.

పార్వతి చేతిని మరో చెయ్యి.
ఆ చేతిని మరో చెయ్యి -
అనంతంగా సాగిపోతుందా
మానవహారం.

పార్వతికి ఉద్వేగంగా ఉంది. అంతవరకు విగతంగా ఉన్న హృదయ పుష్పంలో వెచ్చని వూపిరి పొరాడినట్లుగా ఉంది.

లోపల శిశువు అటు ఇటూ కదలాడి " నన్నూ చేయి కలపనీ......" అన్నట్లుగా తోచి, సన్నగా నవ్వుకుంది పార్వతి.




**THE MAGAZINE THAT CAN BE TAKEN HOME WITH PRIDE AND ANTICIPATION**

- NEWS ARTICLES/ANALYSIS
  READER PARTICIPATION FEATURES
  EXCELLENT STORIES; HUMOUR
  ONE COMPLETE NOVEL
  SERIAL NOVEL & MANY MORE
- LEGENDS OF MOST FAMOUS
  AND POPULAR WRITERS,
  ARTISTS AND CARTOONISTS
  FILL PAGES WITH THEIR
  BEST LETTERS AND LINES
- ELEGANT
  BLACK & WHITE
  AND MULTI COLOUR
  OFFSET PRINTING
  OF EXCELLENT QUALITY

**ఆహ్వానం**
తెలుగు సకుటుంబ మాసపత్రిక

**TARIFF**

*MAIN MAGAZINE*

| | | COLOUR | BLACK & WHITE |
|---|---|---|---|
| Inside Cover | Rs. | 5,000/- | 3,500/- |
| Back inside Cover | Rs. | 5,000/- | 3,500/- |
| Back Page | Rs. | 10,000/- | -No- |
| First Page | Rs. | 5,000/- | 3,000/- |
| Centre Page | Rs. | 8,000/- | 5,000/- |
| Full Page | Rs. | -No- | 2,000/- |
| Half Page | Rs. | -No- | 1,000/- |
| Quarter Page | Rs. | -No- | 500/- |

*NOVEL*

| | | |
|---|---|---|
| Inside Cover | Rs. | 1,000/- |
| Back Inside Cover | Rs. | 1,000/- |
| Back Page | Rs. | 1,500/- |

Bleed Charges Extra 10%
Innovative positions will be charged separately.